


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ దివాలా తీయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర సహకారం అవసరం. ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకోవాలంటే కేంద్రంతో కలిసి ఉండాలి. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే పొత్తు పెట్టుకోవడం జరిగింది. పొత్తులో భాగంగా ఎవరికైనా సీటు రాకుంటే నిరుత్సాహం వద్దు. అందరికీ సముచిత స్థానం కల్పిస్తాం. సీనియర్లు బాధ్యత తీసుకుని పొత్తు అవసరాన్ని నేతలకు వివరించాలి.

- నారా చంద్రబాబునాయుడు


జగన్ రివర్స్ పాలనలో పడకేసిన ప్రాజెక్టులు - కనకమేడల 8

టీడీపీ నిజమైన లౌకిక పార్టీ - ఎంఏ షరీఫ్ 9

అది 'సిద్ధం' సభ కాదు.. జగన్ ఓటమికి సంకేతం - వర్ల రామయ్య 8


# బీజేపీకి 10 అసెంబ్లీ 6 ఎంపీ సీట్లు



- జనసేనకు 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాలు
- టీడీపీ 144 అసెంబ్లీ, 17 ఎంపీ సీట్లలో పోటీ
- మూడుపార్టీల నేతల సమష్టి నిర్ణయం
- చంద్రబాబు నివాసంలో చర్చల్లో పాల్గొన్న కేంద్రమంత్రి షెకావత్, బీజేపీ జాతీయనేత పాండా, పవన్
- పోలీస్, రెవిన్యూ, సచివాలయ వ్యవస్థ దుర్వినియోగంపైనా చర్చ

- వివరాలు 2 పేజీలో..

# జగన్‌లో ఓటమి భయం



- మూడు పార్టీల పొత్తుతో వణుకుతున్న తాడేపల్లి పిల్లి
- గ్రాఫిక్స్ జనంతో 'సిద్ధం' మాయాజాలం
- డ్రోన్‌ను చూసినా భయమేనా?
- ప్రిజనరీ జగన్‌కు, విజనరీ చంద్రబాబుకి తేడా గమనించాలి
- పేటీఎం బ్యాచ్ కుట్రలపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- అనంతపురం శంఖారావం సభలో లోకేష్

3

58 కౌంట్‌డౌన్ కామెంట్రీ



మేదరమెట్ల వైకాపా 'సిద్ధం' సభలో చూపించిన జనమంతా గ్రాఫిక్సేనని తేలిపోయింది. డ్రోన్ చిత్రాలు, గ్రీన్‌మ్యాట్‌తో అధికారపక్షం దొరికిపోయిందంటూ విపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి.

హన్నన్నా.. జలగన్నా
భలేగుంది.. 'సిద్ధం'!
మార్ఫింగుల మాయలతో
సాగించలేవు.. యుద్ధం!

సిగ్గు ఎగ్గు లేకపోయె
తాడేపల్లి గుడారాన
బండారం బయటపడెను
దిగజారుడు బల్లపైన!!

'సాక్షి' చెత్త రాతలకు
విపక్షాలు బెదురునా..!
బొమ్మలలో కనిపించే
జనం ఓటు వేయునా..!?

జగనురెడ్డి మూకలకు
అసలు సిసలు ఓటమి!
దేవుళ్లే దిగివచ్చిన
గెలుపువైపు కూటమి!!

-మహాదేవ

# ఉమ్మడి అనంతలో దుమ్మురేపిన శంఖారావం

యువనేత పర్యటనతో పార్టీ కార్యకర్తల్లో జోష్ - మలివిడత 10 నియోజకవర్గాల్లో సాగిన యాత్ర



- వివరాలు 5 పేజీలో..

టీడీపీ పాలనలోనే

## ముస్లింలకు మేలు

- బీజేపీతో పొత్తుపై ఆందోళన వద్దు
- బీసీలకు ఎవరేం చేశారో చర్చకు జగన్ సిద్ధమా
- తాడిపత్రి శంఖారావం సభలో లోకేష్

4

మద్యం మాఫియాతో

## వాసుదేవరెడ్డికి లింకులు

- తక్షణం బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ పదవినుంచి తప్పించాలి
- మద్యం కుంభకోణంలో ఆయనదే కీలకపాత్ర
- ఎన్నికల కోసం పెద్దఎత్తున మద్యం నిల్వ చేసిన వైకాపా నాయకులు
- దాడులు చేసి సీజ్ చేయండి - సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ

2

ఎన్నికల బాండ్ల

## వివరాల వెల్లడికి నేడే గడువు

లేదంటే కోర్టు ధిక్కరణ కింద చర్యలు

ఎస్‌బీఐకి సుప్రీంకోర్టు హెచ్చరికలు

- వివరాలు 10 పేజీలో..

## చిలకలూరిపేట సభ నిర్వహణకు పదమూడు కమిటీలు

- వివరాలు 9 పేజీలో..

## నేటి నుంచి రంజాన్ ఉపవాసాలు

10

# బీజేపీకి 10 అసెంబ్లీ, 6 ఎంపీ సీట్లు







- జనసేనకు 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాలు
- టీడీపీ 144 అసెంబ్లీ, 17ఎంపీ సీట్లలో పోటీ
- మూడుపార్టీల నేతల సమష్టి నిర్ణయం
- చంద్రబాబు నివాసంలో చర్చల్లో పాల్గొన్న కేంద్రమంత్రి షెకావత్, బీజేపీ జాతీయనేత పాండా, పవన్
- పోలీస్, రెవిన్యూ, సచివాలయ వ్యవస్థ దుర్వినియోగంపైనా చర్చ

అమరావతి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన - భాజపా మధ్య సీట్ల సర్దుబాటు వ్యవహారం కొలిక్కి వచ్చింది. మూడు పార్టీల మధ్య పొత్తు ఖరారైన నేపథ్యంలో సీట్లు, అభ్యర్థుల ఎంపికపై మూడు పార్టీల అగ్రనేతలు సమావేశమై చర్చించి సీట్ల లెక్కలను ఖరారు చేశారు. ఈ సమావేశంలో నిర్ణయించిన మేరకు రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు గాను బీజేపీ, జనసేన పార్టీలు 31 అసెంబ్లీ, 8 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేందుకు అంగీకారం కుదిరింది. ఈ మేరకు టీడీపీ 144 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాల్లో, బీజేపీ 10 అసెంబ్లీ, 6 లోక్‌సభ స్థానాల్లోనూ, జనసేన 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లోనూ పోటీ చేస్తాయి.

ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల కీలక భేటీ జరిగింది. సోమవారం మధ్యాహ్నం 12 గంటలనుంచి దాదాపు 8 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో సీట్ల సర్దుబాటుపై విస్తృతంగా చర్చలు జరిపారు. చంద్రబాబు, కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, భాజపా జాతీయ నేత బైజయంత్ పాండా జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ఈ సమావేశంలో సీట్ల లెక్కలపై ఏకాభిప్రాయానికి వచ్చారు. చర్చల్లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు. కాగా అనంతపురంలో మలివిడత శంఖారావం సభలు ముగించుకుని వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఏ పార్టీ ఎక్కడి నుంచి పోటీ చేయాలనేదానిపై స్పష్టత కోసం ఈ సమావేశంలో చర్చించారు. అదే విధంగా ఎన్నికల్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైకాపా ఏ విధంగా లబ్ధిపొందే ప్రయత్నం చేస్తుందనే అంశంపైనా నేతలు కీలకంగా చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలోని జగన్‌రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలకు పోలీస్, రెవెన్యూ యంత్రాంగాలను అడ్డం పెట్టుకుంటున్న తీరుపైనా, సచివాలయ వ్యవస్థ దుర్వినియోగం అంశంపైనా లోతుగా చర్చలు జరిపారు.

చర్చల అనంతరం తనకు కేటాయించిన సీట్లలో స్వల్ప మార్పులకు జనసేనాని పవన్ అంగీకరించారు. తొలుత 24 అసెంబ్లీ, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలనుకున్న జనసేన మూడు అసెంబ్లీ స్థానాలను, ఒక లోక్‌సభ స్థానాన్ని బీజేపీకి ఇచ్చేందుకు అంగీకరించింది. జనసేన 21 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాల్లో, బీజేపీ 10 అసెంబ్లీ, 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తాయి. ఇప్పటికే జనసేన 7 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. నెల్లిమర్ల, అనకాపల్లి, కాకినాడ రూరల్, రాజానగరం, రాజోలు, నిడదవోలు, తెనాలి స్థానాలకు జనసేన అభ్యర్థులను ప్రకటించింది. బీజేపీ మంగళవారం ప్రకటిస్తుందనుకుంటున్న లోక్‌సభ అభ్యర్థుల రెండో జాబితాలో ఏపీలో అభ్యర్థుల పేర్లు కూడా ఉంటాయని భావిస్తున్నారు.

## ప్రజల ఆకాంక్ష మేరకు సీట్ల సర్దుబాటు

**- చంద్రబాబు**

ఏపీ ప్రజల ఆకాంక్షల మేరకు సీట్ల సర్దుబాటు జరిగిందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్‌కు ఈ పొత్తులే పునాదులు. టీడీపీ 17 లోక్‌సభ, 144 అసెంబ్లీ సీట్లు, బీజేపీ 6 లోక్‌సభ, 10 అసెంబ్లీ సీట్లు, జనసేన 2 లోక్‌సభ, 21 అసెంబ్లీ సీట్లలో పోటీ చేసేలా అంగీకారం కుదిరింది. నియోజకవర్గాలు, అభ్యర్థుల పేర్లను ఆయా పార్టీలు ప్రకటిస్తాయి. మూడు పార్టీల కూటమి ఏపీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ఏపీ ప్రజలు ఎన్డీఏ పక్షాలకు అవకాశం కల్పించి ప్రజలకు సేవ చేసే అవకాశామివ్వాలని చంద్రబాబు ఎక్స్ వేదికగా కోరారు.

# మద్యం మాఫియాతో వాసుదేవరెడ్డికి లింకులు

- తక్షణం బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ పదవినుంచి తప్పించాలి
- మద్యం కుంభకోణంలో ఆయనదే కీలకపాత్ర
- ఎన్నికల కోసం పెద్దఎత్తున మద్యం నిల్వ చేసిన వైకాపా నాయకులు
- దాడులు చేసి సీజ్ చేయండి - సీఈఓకు అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి (చైతన్యరథం): మద్యం మాఫియాతో సంబంధాలున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డీ వాసుదేవరెడ్డిని తక్షణం బదిలీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి సోమవారం అచ్చెన్నాయుడు లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ఉత్పత్తి చేస్తున్న డిస్టిలరీలు ఎక్కువ శాతం అధికారపార్టీ నాయకుల ఆధీనంలో ఉన్నాయి. మద్యం ఉత్పత్తి నుంచి అమ్మకాల వరకు మొత్తం ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటర్లకు మద్యం పంపిణీ చేసేందుకు అధికార వైకాపా నాయకులు ఇప్పటికే పెద్దఎత్తున నిల్వలు పెట్టుకున్నారు. ఇందుకు ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖ, పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మద్యం అమ్మకాలు చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సైతం వైకాపాకి చెందిన కార్యకర్తలే. వైకాపా మీటింగులకు ప్రజలను ప్రలోభపెట్టి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ నాయకులు ఇప్పటికే పెద్దఎత్తున మద్యం పంపిణీ చేస్తున్నారు. తెలంగాణకు చెందిన ఐ.ఆర్.టి.ఎస్ అధికారి డీ వాసుదేవ రెడ్డికి రాష్ట్రంలోని అధికారపార్టీ మద్యం మాఫియాతో దగ్గర సంబంధాలు ఉన్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం కుంభకోణంలోను ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.

కావున రానున్న ఎన్నికలు ప్రశాతంగా జరగాలంటే మద్యం మాఫియాతో సంబంధాలున్న వాసుదేవరెడ్డిని తక్షణం బదిలీ చేయాలి. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం అమ్మకాలపై, రవాణపై నిఘా పెట్టాలి. మద్యం ఉత్పత్తి చేస్తున్న డిస్టిలరీలలో సైతం ప్రత్యేక అధికారులను పెట్టి పర్యవేక్షణ జరపాలి. అధికార పార్టీ నాయకులు ఇప్పటికే గోడౌన్‌లలో దాచిపెట్టిన మద్యం నిల్వలపై దాడులు చేసి సీజ్ చేయాలని లేఖలో అచ్చెన్నాయుడు కోరారు.



# లోకేష్ సభలకు భద్రత కల్పించండి

**- డీజీపీకి తెదేపా నేత వర్ల రామయ్య లేఖ**

అమరావతి (చైతన్యరథం): టీడీపీ యువనేత నారా లోకేష్ శంఖారావం సభలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయటంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి సోమవారం వర్ల రామయ్య లేఖ రాశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం, రాయదుర్గం శంఖారావం సభలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయడంలో పోలీసుల విఫలం చెందారనిలేఖలో పేర్కొన్నారు. భద్రతా ఏర్పాట్లు కల్పించాలని పోలీసులను ముందుగానే కోరినా కావాలనే విస్మరించారు. సభకు విచ్చేసిన అశేష ప్రజానీకం తోసుకోవడంతో లోకేష్ వ్యక్తిగత భద్రతాసిబ్బందిలో ఒకరైన రాంబాబు గాయాలపాలయ్యారు. గతంలో లోకేష్ యువగళం పాదయాత్రకు సైతం సరైన భద్రతకల్పించలేదు.కళ్యాణదుర్గం, రాయదుర్గం సభా ప్రాంగణాలకు సమీపంలో ఒక్క పోలీసు అధికారి కూడా కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. భద్రతా లోపాలకు సంబంధించి గతంలో అనేక ఫిర్యాదులు ఇచ్చినా పోలీసు అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడటంలేదు. ప్రతిపక్ష నాయకులకు భద్రత కల్పించకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. త్వరలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలోనైనా తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని డీజీపీకి వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

## నిడదవోలు జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేశ్

**- ప్రకటించిన పవన్ కల్యాణ్**

అమరావతి: శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయబోయే మరో అభ్యర్థి పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. నిడదవోలు నియోజకవర్గ అభ్యర్థిగా కందుల దుర్గేశ్ ను ఆయన ఎంపిక చేశారు. కందుల దుర్గేశ్ ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి తరపున దుర్గేశ్ పోటీ చేయబోతున్నారని జనసేన పార్టీ ప్రకటించింది.

చైతన్యరథం

# జగన్‌లో ఓటమి భయం

- మూడు పార్టీల పొత్తుతో వణుకుతున్న తాడేపల్లి పిల్లి
- గ్రాఫిక్స్ జనంతో 'సిద్ధం' మాయాజాలం
- డ్రోన్‌ను చూసినా భయమేనా?
- ప్రిజనరీ జగన్‌కు, విజనరీ చంద్రబాబుకి తేడా గమనించాలి
- పేటీఎం బ్యాచ్ కుట్రలపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- అనంతపురం శంఖారావం సభలో లోకేష్



అనంతపురం(చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయం జగన్‌రెడ్డిలో కనిపిస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మేదరమెట్ల సిద్ధం సభలో జగన్ మాటల్లో ఆ విషయం తెలిసిపోయిందన్నారు. ఆ సభకు జనం రాకపోయినా గ్రాఫిక్స్ మాయాజాలంతో కనికట్టు చేశారని విమర్శించారు. ఎవరైనా పులినో, సింహాన్నో చూసి భయపడతారు.. సిద్ధం సభలో డ్రోన్ చూసి జగన్ భయ పడ్డాడని ఎద్దేవా చేశారు. అనంతపురం సమీపంలోని రుద్రంపేటలో సోమవారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ మనకో బిల్డప్ బాబాయి జగన్ ఉన్నాడు.. సిద్ధం సభకు జనం రారని తెలిసి గ్రాఫిక్స్ కోసం గ్రీన్ మ్యాట్ వేశాడన్నారు. జగన్ ముఖంలో భయం, టెన్షన్ కనిపించింది. టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తును చూసి జగన్ భయపడిపోతున్నాడు. ఒక డ్రోన్ ఎగిరితేవిపరీతంగా భయపడిపోయి అరగంట అంబటి, బెట్టింగ్ స్టార్ అనిల్ నన్ను బండబూతులు తిట్టారు.. ఎందుకు డ్రోన్ చూసి పిల్లుల్లా భయపడుతున్నారు. ఖాళీ కుర్చీలను డ్రోన్‌తో వీడియో తీస్తున్నారని వారే చెప్పారు. అంటే సిద్ధం సభకు ప్రజలు వచ్చేందుకు సిద్ధంగా లేరని ఇద్దరు దొంగలువారి నోటితోనే చెప్పారు. బాహుబలి చూపిస్తానని చెప్పి చివరికి పులకేశి సినిమా చూపించారు. దొంగ ఛానెల్ సాక్షి విజువల్ లో కూడా ఖాళీగా కనిపించింది. ఎవరన్నా లైవ్ చూశారా... సీఎంకు బాగా చెమటపట్టింది. భయం,టెన్షన్ పుట్టింది. దానికి కారణం టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు పెట్టుకోవడమే. జగన్ ఎక్కడికి వెళ్లినా భయపడేది ఈ పొత్తు వల్లనే అని లోకేష్ అన్నారు.

### క్రిమినల్ రికార్డులున్నంత వరకు సైకో పేరు ఉంటుంది

జగన్ పని అయిపోయింది. చరిత్ర ఉన్నంతవరకు జగన్ ఉంటాడంటా. క్రిమినల్ రికార్డులు ఉన్నంత వరకు సైకో పేరు ఉండటం ఖాయం. చంచల్‌గూడ జైలులో కూడా జగన్ పేరు ఉండటం ఖాయం. ఉమ్మడి అనంతపూర్ యూత్ పవర్ అదిరింది. వీరభద్ర ఆలయం, ప్రశాంతి ఆలయం, చెన్నకేశవస్వామి ఆలయం ఉన్న పుణ్యభూమి ఈ అనంతపురం జిల్లా. దేశంలో ఎక్కడ కియా కారు కనిపించినా మేడ్ ఇన్ అని ఉండేది ఈ అనంతపురం జిల్లానే. ఈ నేల చాలా పవర్ ఫుల్. ఇక్కడి ప్రజలకు మంచి చేస్తే గుండెల్లో పెట్టుకుంటారు, అన్యాయం చేస్తే తోలుతీసే శక్తి కూడా అనంత ప్రజలకు ఉంది. మీరు మహా మొండివారు. అనుకున్నది సాధించేవరకు నిద్రపోరు. అన్న ఎన్టీఆర్‌ని గెలిపించి ముఖ్యమంత్రిని చేసిన జిల్లా అనంతపురం. ఇలాంటి పవిత్ర నేలపై రెండో సారి మాట్లాడటం అదృష్టంగా భావిస్తున్నానని లోకేష్ చెప్పారు.

### సైకో ప్రచారపిచ్చి

సైకో జగన్ ప్రచార పిచ్చితో పరీక్ష పేపర్లలో కూడా తన గురించే ప్రశ్నలు వేసుకున్నాడు. గ్రూప్-2 పరీక్ష పేపర్‌లో కూడా జగన్ గొప్పలు చెప్పుకున్నాడు. ఆడుదాం ఆంధ్రా, జీవక్రాంతి, చేదోడు గురించి ప్రశ్నలు అడిగారు. మీరు అడగాల్సింది బాబా యిని లేపేసింది ఎవరు, వారంలో సీపీఎస్ రద్దు అన్నది ఎవరు, మహిళల పేరుపై 30లక్షల ఇళ్లు కట్టి రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పి మాటతప్పింది ఎవరో అడిగితే సరైన సమాధానం చెప్పేవారు. జగన్ ఇటీవల ఏపీకి ఐపీఎల్ టీం పెడతానని చెబుతున్నారు. దానికి ఏం పేరు పెడతారు? కోడికత్తి వారియర్స్ అని పెడతారా? విశాఖలో సచివాలయం పేరుతో ఒక గ్రాఫిక్ డిజైన్‌ను జగన్ విడుదల చేశాడు. రెండు కోడికత్తులను నిలబెట్టినట్లుగా కోడికత్తి టవర్స్ పెట్టారు. కోడికత్తి వారియర్స్‌లో సీనియర్ బ్యాట్స్‌మెన్ అవినాష్‌రెడ్డి. బాబాయిని గట్టిగాకొట్టారు కదా. బెట్టింగ్ స్టార్ అనిల్ యాదవ్, అరగంట స్టార్ అంబటి, గంట స్టార్ అవంతి, ఆల్ రౌండర్ గోరంట్ల మాధవ్ ని పెట్టాలి. మాధవ్ జిల్లా పరువే కాదు...దేశం మొత్తం పరువు తీశారు. పార్లమెంట్‌లో ఆవరణలో రీల్స్ చేసుకునే యూట్యూబ్ స్టార్ భరత్, బూతుల స్టార్, సన్నబియ్యం సన్నాసి కొడాలి నాని, పింఛ్ హిట్టర్ బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఆటగాళ్లుగా పెట్టాలి. అయ్యో పాపం బొత్స...ఆయన చెప్పేది ఆయనకే అర్థం కాదు. ఎక్కువ మంది చదవుకోవడం వల్ల ఉద్యోగాలు రావడం లేదంట...మరి నీకు మంత్రి పదవి ఎందుకు తప్పుకుని ఇంటికెళ్లు అని లోకేష్ అన్నారు.

### 100 సంక్షేమ పథకాలు కట్

జగన్‌ను చూస్తే కటింగ్, ఫిటింగ్ మాస్టర్ గుర్తుకు వస్తాడు. బల్లపైన బులుగు బటన్ నొక్కి ప్రజల అకౌంట్‌లో రూ. 10వేస్తాడు. బల్లకింద రెడ్ బటన్‌తో రూ. 100లాగేస్తాడు. కరెంట్‌ఛార్జీలు 9సార్లు పెంచి బాదుడే బాదుడు. ఆర్టీసీ ఛార్జీలు మూడు సార్లు పెంచి బాదుడే బాదుడు. ఇంటి పన్ను, చెత్తపన్ను పెంచి బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచి, క్వార్టర్ బాటిల్, ఇంటి పన్ను, చెత్తపన్ను పెంచి, నిత్యావసర ధరలు పెంచి బాదుడే బాదుడు. జగన్ కటింగ్ మాస్టర్ కూడా.. అనంతలో ఉండే అన్న క్యాంటీన్ కట్, పెళ్లికానుకలు కట్, పండుగ కానుకలు, చంద్రన్న బీమా కట్, స్కూల్ ఫీజురీయింబర్స్‌మెంట్, 6 లక్షల మంది వృద్ధులకు పెన్షన్ కట్. పండుగ కానుకలు కట్, రంజాన్ వస్తే మసీదులకు చంద్రబాబు ఇచ్చే డబ్బులు కట్.ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోనే 100సంక్షేమ పథకాలు కట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఈ సైకో జగన్ అని లోకేష్ దుయ్యబట్టారు.

### జనం కష్టాలు తీర్చేందుకే సూపర్-6

నేను 3132 కి.మీ పాదయాత్ర చేశా. ప్రజలు పడుతున్న కష్టాలు చూశా. అందుకే పవనన్న, చంద్రబాబు కలిసి బాబు సూపర్-6 హామీలు ప్రకటించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెల రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తాం. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల అకౌంట్ లో ఏడాదికి రూ.15వేలు వేస్తాం. ఇద్దరుంటే 30వేలు, ముగ్గురుంటే రూ.45వేలు ఇస్తాం. రైతుకు ప్రతి ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటాం. ప్రతి ఇంటింకి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఇక 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.1500 చొప్పున, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు మీకు అందించే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కూడా మన ప్రభుత్వం కల్పిస్తుందని లోకేష్ తెలిపారు.

### అనంతపై ఎంతో ప్రేమ

అనంతపురంఅంటే మాకుటుంబానికి చాలా ప్రేమ. ఎన్టీఆర్‌ని ఎమ్మెల్యే చేసి ముఖ్యమంత్రిగా పంపించారు. మా మామయ్య హరికృష్ణని, ఇంకో మామయ్య, మీ అందరి బాలయ్య, నాకు ముద్దుల మామయ్య బాలకృష్ణను కూడా రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన గడ్డ ఈ ఉమ్మడి అనంతపురం జిల్లా. 2014-19 మధ్య రెట్టింపు ప్రేమతో జిల్లాను అభివృద్ధి చేశాం. కరవు జిల్లాకు కార్లు పండే కియాను తీసుకువచ్చి 50వేల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. లక్షా 30వేల మంది రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్‌ఇరిగేషన్ పరికరాలు ఇచ్చాం. అనంతను హార్టికల్చర్ హబ్‌గా చేశాం. వర్షాలు పడకపోతే ఒకే ఏడాది రూ.2వేల కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించి రైతులను ఆదుకున్నామని లోకేష్ చెప్పారు.

### తేడా గమనించాలి

ప్రిజనరీ జగన్‌కు, విజనరీ చంద్రబాబుకు ఉన్న తేడా ప్రజలు గమనించాలి. చంద్రబాబు 600 ఎకరాలు భూసేకరణ చేసి రెండేళ్లలో కియా తీసుకువచ్చారు. జగన్‌రెడ్డి తన తండ్రిని అడ్డుపెట్టుకుని లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 8,844 ఎకరాలు భూసేకరణ చేశారు. సైన్స్ సిటీ పేరుతో 8వేల ఎకరాలు భూసేకరణ చేశారు. అంటే దాదాపు 17వేల ఎకరాలు భూసేకరణ చేశారు. అవన్నీ ఈరోజు వాళ్ల సొంతమిత్రుల కంపెనీ చేతుల్లో ఉన్నాయి. ఒక్క పరిశ్రమ రాలేదు, కంపెనీ రాలేదు, ఒక్కరికి ఉద్యోగం రాలేదు. నేను హామీ ఇస్తున్నా.. మన ప్రభుత్వంలో ఆ భూములు వెనక్కి తీసుకుని స్థానికులకే ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

### టీడీపీ హయాంలోనే అభివృద్ధి

అనంతపురం పట్టణానికివస్తే..విద్యావంతులు పుట్టిన నేల ఇది. పట్టణానికి రాజకీయ చైతన్యం ఎక్కు వ. ప్రభాకర్‌చౌదరి నాయకత్వంలో రూ.1500కోట్లు ఖర్చు పెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, బ్రిడ్జిలు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు, తాగునీటి పథకాలు అందజేశాం. 6వేల టిడ్కో ఇళ్ల పనులు కూడా మొదలుపెట్టాం. టిడ్కో ఇళ్లలో మిగిలిన పదిశాతం పనులు పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఈసైకో ప్రభుత్వం. అనంతపురం పట్టణాని కి ఏకంగా రూ.91కోట్లతో పైప్ లైన్లు ఏర్పాటుచేశాం, 11 రిజర్వాయర్లు ఏర్పాటుచేశాం. తాగునీటికి శాశ్వత పరిష్కారం అందజేశాం. మేం కట్టిన రిజర్వాయర్లు, పైప్ లైన్లను వినియోగించుకోలేక పాడుబెట్టిన చేతగాని ప్రభుత్వమిది. స్టేడియాన్ని అభివృద్ధి చేశాం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాం. కనీసం దాకర్లను కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని లోకేష్ విమర్శించారు.

### అవినీతి ఎమ్మెల్యే

ఇక్కడి శాసనసభ్యుడు అనంత వెంకట్రామిరెడ్డి పెద్ద అవినీతి పరుడు. చేతగాని, కమీషన్ ఎమ్మెల్యే. 9 నెంబర్ సింబల్ అని మీరందరూ చెప్పారు. ఎవరైనా పని కోసం వెళితే హడావుడిగా ఫోన్ కొడతాడు. 9 నెంబర్లు కొట్టి బిల్డప్ ఇస్తాడు. ఏ ఒక్క పనీ జరగదు. మా చిత్తూరు జిల్లాకు చెందిన పాపాల పెద్దిరెడ్డి ఉన్నాడు. చిత్తూరు జిల్లాను అడ్డగోలుగా దోచేశాడు. ఎక్కడ పేదోళ్ల భూములు కనపడితే దొంగ పత్రాలు సృష్టించి కాజేస్తాడు. మీ తరఫున పోరాడితే రౌడీషీట్లు ఓపెన్ చేస్తాడు. ఇప్పుడు అనంతను దోచుకునేందుకు ఇక్కడకువచ్చాడు. ఆపాపాల పెద్దిరెడ్డి వస్తే తరిమి తరిమికొట్టాలి. ఆనాడు ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేస్తే ఉద్యమం ప్రారంభమైన జిల్లా అనంతపురం. దానిని స్ఫూర్తిగా తీసుకుని పాపాల పెద్దిరెడ్డి కాళ్లు విరగ్గొట్టాలి. టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపిస్తే అవుటర్ రింగ్ రోడ్డు పూర్తిచేస్తాం, పట్టణంలో భూగర్భ డ్రైనేజీ పూర్తిచేస్తాం. వంద రోజుల్లో టిడ్కో ఇళ్ల పనులు పూర్తిచేసి అందజేస్తాం. డంపింగ్ యార్డ్‌ను కూడా తరలించి మోడల్ డంపింగ్ యార్డ్ తీసుకువస్తామని లోకేష్ చెప్పారు.

### కార్యకర్తలే బలం

టీడీపీకి కార్యకర్తలే బలం. నాయకులు పార్టీని వీడినా కార్యకర్తలు అండగా ఉన్నారు. అన్న ఎన్టీఆర్ ఏ మూహూర్తాన పార్టీని స్థాపించారో కానీ.. ఆ పసుపు జెండాను చూస్తేనే ఉత్సాహం. వైకాపా వాళ్ళ కదలా లంటే బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్ కావాలి. మనకు మాత్రం చంద్రబాబు ఒక్క పిలుపు రా.. కదలి రా.. అంటే చాలు. ఎక్కడా లేని ఊపు వస్తుంది. నాకు అక్కాచెల్లెళ్లు, అన్నాతమ్ముళ్లు లేరు. కానీ ఎన్టీఆర్ నాకు 60 లక్షల మంది కార్యకర్తలను ఇచ్చారు. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని లోకేష్ అన్నారు.

### అప్రమత్తంగా ఉండాలి

టీడీపీ-జనసేన కలిసికట్టుగా పోరాడాలి. మన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటియం బ్యాచ్ కుట్రలు చేస్తోంది. అప్రమత్తంగా ఉండాలి. ఒకే నినాదంతో అందరం ఉండాలి. సైకో పోవాలి-సైకిల్ రావాలి. బాబు సూపర్-6 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో బాగా పనిచేసిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డులు ఇస్తున్నాను. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా. పనిచేసేవారినే ప్రోత్సహిస్తా, పదవులు ఇస్తాం.

కాగా పార్టీ క్యాడర్‌తో లోకేష్ ప్రత్యేకంగా సమావేశమై రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం,బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దిశా నిర్దేశం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## స్టాన్‌ఫోర్డ్ వర్శిటీలోనూ..

వైట్ కాలర్ నేరస్థుడు జగన్. స్టాన్‌ఫోర్డ్ యూని వర్సిటీలో కూడా జగన్ కేసులపై కేసు స్టడీ ఉంది. ఇలాంటివారిని ఎలా ఎన్నుకుంటున్నారో అనే చర్చలు కూడా విదేశాల్లో నడుస్తున్నాయి. మాట ఇస్తే నిలబెట్టు కుంటానంటున్నాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం,వారంలో సీపీఎస్ రద్దు,2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ఏడాదికి 6500కానిస్టేబుల్ పోస్టుల భర్తీఏమైంది? 45ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ హామీ ఏమైంది? ముఖ్యమంత్రి అయిన ఆరునెలలకు హామీలు అమలుచేస్తే చిత్తశుద్ధి అన్నారు, చివరి ఆరు నెలల్లో చేస్తే మోసం అన్నారు. ఇప్పుడు ఎన్నికల ముందు గ్రూప్ - 2 నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిని ఏమంటారు? లక్షలు వెచ్చించి నిరుపేదలు తమ పిల్లలను చదివించారు. కేవలం 897 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. వాటికోసం 5లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారంటే పరిస్థితి ఎలా ఉందో చూడండి. టీడీపీ-జనసేన ప్రభుత్వంలో ప్రతి ఏడాది డీఎస్సీ వేస్తాం, క్రమం తప్ప కుండి ఉద్యోగాలు భర్తీచేస్తామని లోకేష్ హామీఇచ్చారు.

## తగ్గేదే లేదు

నాపై 22 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు, హత్యాయత్నం కేసులు పెట్టారు. ఆనాడే చెప్పా ఈ లోకేష్ తగ్గేదే లేదని. చంద్రబాబుని అక్రమంగా 53 రోజులు నిర్బంధించారు. రాజమండ్రీ జైలును కూడా అభివృద్ధి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు. మొదటిసారి ఆయనను చూసేందుకు వెళ్లినప్పుడు ఆ శిలాఫలకం చూసి చాలా బాధపడ్డా. చేయని నేరానికి జైలుకు పంపారు. మొదల రూ. 3వేల కోట్ల అవినీతి అన్నారు, తర్వాత 270 కోట్లని అన్నారు. ఇప్పుడు 27 కోట్లు అని అంటున్నారు. అది కూడా పార్టీ అకౌంట్ లోకి వచ్చిందని చెబుతున్నారు. ప్రజల తరపున పోరాడుతున్న టీడీపీ కార్యకర్తలపై, జనసైనికులపై దొంగ కేసులు పెడుతున్నారు. చంద్రబాబుని అరెస్ట్ చేసినప్పుడు నాకు ఫోన్ చేసిన మొదటి వ్యక్తి పవనన్న. ధైర్యంగా ఉండాలని, అండగా నిలబడతానని చెప్పారు. అనాడు పవనన్న ప్రత్యేక విమానంలో రావాలంటే పర్మిషన్ ఇవ్వలేదు. రోడ్డు మార్గంలో వస్తుంటే బోర్డర్ లో 3 గంటలు ఆపేశారు. అలాంటి వారికే రక్షణ లేకపోతే ఇక మన పరిస్థితి ఏమిటి?

చైతన్యరథం

# టీడీపీ పాలనలోనే ముస్లింలకు మేలు



- బీజేపీతో పొత్తుపై ఆందోళన వద్దు
- బీసీలకు ఎవరేం చేశారో చర్చకు జగన్ సిద్ధమా
- తాడిపత్రి శంఖారావం సభలో లోకేష్



తాడిపత్రి(చైతన్యరథం): బీజేపీతో పొత్తుపై ముస్లిం సోదరులు కూడా సహృదయంతో ఆలోచించాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ కూటమిలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన సాగించింద న్నారు. అంతే కాకుండా ముస్లింలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో సోమ వారం జరిగిన శంఖారావం సభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ 2014లో టీడీపీ-బీజేపీ ఆనాడు కలిసి కట్టుగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. ఐదేళ్లలో ఏనాడూ మైనార్టీ సోదరులపై దాడులు జరగలేదు. మైనార్టీల కోసం అనేక సంక్షేమపథకాలు తీసుకువచ్చాం. రంజా న్ మాసం వస్తే రంజాన్ తోఫా ఇచ్చాం. మసీదులకు రంగులు వేసేందుకు డబ్బులు ఇచ్చాం. ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇచ్చాం, దుల్హన్ పథకం ద్వారా పెద్దఎత్తున నిధులు అందజేశాం. జగన్ వచ్చిన తర్వాత మైనార్టీలపై దాడులు పెరిగాయి. వేధింపులు భరించలేక ఏకంగా వీడియో పెట్టి అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. పలమనేరులో మిస్బా అనే చెల్లి బాగా చదువుతోందని వైసీపీ నేతలు వేధిస్తే ఆత్మహత్యకు పాల్పడింది. నర్సరావుపేటలో మైనార్టీ భూములపై పోరాడిన ఇబ్రహీంను వైకాపా ఎమ్మెల్యే నడివీధిలో చంపేశారు.జగన్ మాయమాటలు నమ్మవద్దు. నాడు-నేడు మైనార్టీలకు అండగా నిలబడిం ది తెలుగుదేశం పార్టీ. ఎన్నడూ లేనివిధంగా ముగ్గురు మైనార్టీలను రాజ్యసభకు పంపించిన ఘనత తెలుగు దేశం పార్టీది. బీజేపీతో పొత్తుపై ఆందోళన వద్దు. తాడి పత్రిలోని మైనారిటీలకు విజ్ఞప్తి చేస్తున్నా, ముస్లిం సోద రులు కూడా ఆలోచించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

### కుర్రాడిలా దూకుడు

తాడిపత్రి యూత్ పవర్ అదిరిపోయింది. తాడి పత్రిలో నంబర్-1 యువకుడు ప్రభాకర్‌రెడ్డి. అయ న కుర్రాడిలా దూకుడుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన ఉత్సాహాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి యువకుడు పోరాడాలి. చింతల రామన్నస్వామి ఆలయం, బుగ్గ రామలింగేశ్వరస్వామి ఉన్న పుణ్యభూమి ఉన్న,మహా త్మగాంధీ నడిచిన పుణ్యభూమి ఈ తాడిపత్రి. దేశం లోనే ఆదర్శంగా నిలిచిన మున్సిపాలిటీ కూడా ఈ తాడిపత్రినే. నాడు ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేస్తే ఉద్య మించిన గడ్డ ఈతాడిపత్రి గడ్డ. మొన్న జరిగిన ఎన్ని కలు తప్ప జేసీ కుటుంబాన్ని మీరు ఆదరించారు... దీవించారు. నియోజకవర్గానికి పెద్దఎత్తున ప్రభాకర్ రెడ్డి పరిశ్రమలు తెచ్చారు. భూగర్భడ్రైనేజీ, సురక్షిత తాగు నీటినీ కూడా తీసుకొచ్చారు. నియో జకవర్గం అభివృద్ధి చెందాలని జేసీ ప్రభాకర్‌రెడ్డి కోరుకున్నా రు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.2వేల కోట్లతో అభి వృద్ధి చేశారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు పెద్దకోరి కలు అడిగేవారు కాదు.. కానీ ఒక పేపరు తెచ్చి ఇవి మంజూరుచేస్తేనే పోతాను అనేవారు. మీకోసం పనిచేశారు. సిమెంట్ పరిశ్రమలు, సోలార్, గ్రానైట్ పరిశ్రమలు నియోజకవర్గానికి తీసుకొచ్చారు.ఎండా కాలం వచ్చినా తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశా రు. అగ్రికల్చర్ కాలేజీ కూడా తీసుకొచ్చారు. కానీ మీరు మాత్రం పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్న పోతును గెలిపించారని లోకేష్ అన్నారు.

### బీసీలకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా

జగన్ కు ఛాలెంజ్ విసురుతున్నా, టైం, డేట్ నువ్వే చెప్పు..బీసీలకు నువ్వేం చేశావో... మేమేం చేశామో చర్చిద్దాం... సిద్ధమా? సలహాదారులను పంపించడం కాదు. అన్నింటిలో ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డిని పంపడం కాదు. నేరుగా నువ్వేరావాలి. బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడు. స్థానికసంస్థల్లో రిజర్వేష న్లు తగ్గించాడు. 26వేల మంది బీసీలపై దొంగ కేసులు పెట్టారు. 300మంది బీసీలను చంపించాడు.అమర్నాథ్ గౌడ్, చంద్రయ్య, జాలయ్య, నందం సుబ్బయ్యను ఎలా చంపారో చూశాం. అందుకే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి బీసీ డిక్లరేషన్ తీసుకొచ్చారు. 50ఏళ్ల నిండిన బీసీలకు రూ.4వేలు చొప్పున నెలకు పెన్షన్ ప్రకటిం చారు. బీసీ సబ్‌ప్లాన్ ద్వారా రూ.1.5లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. స్వయంఉపాధి కోసం ఐదేళ్లలో రూ.10వేల కోట్లు ఖర్చుపెడతాం. ఆదరణ ద్వారా ఏడాదికి రూ. వెయ్యి కోట్లు ఖర్చుపెట్టి పనిముట్లు అందజేస్తాం. బీసీ సోదరులకు చంద్రన్నబీమా ద్వారా రూ.10లక్షలు అం దజేస్తాం. పెళ్లికానుక కింద రూ.లక్ష ఇస్తాం. యువ గళం పాదయాత్రలో బీసీ సోదరులు కలిసి పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ఆరు నెలల్లోనే ఈ హామీని అమలుచేస్తాం. పెండింగ్‌లో ఉన్న బీసీ భవనా లు పూర్తిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### ఇక్కడో చిన్నపిల్లి..

తాడేపల్లిలో పెద్దపిల్లి ఉంది... తాడిపత్రిలో చిన్నపిల్లి ఉంది... దానిపేరే పెద్దారెడ్డి. ప్రభాకర్‌రెడ్డి ఇంట్లోలేని సమయంలో పెద్ద పీకేవాడిలా ఇంటికెళ్లి అహంకారం గా వ్యవహరించారు. పులిపులే... పిల్లి పిల్లే. పిల్లివెళ్లి సింహాసనం మీద కూర్చుంటే పులి అవ్వదు పెద్దారెడ్డి. చంద్రబాబు చిటికవేసి ఉంటే జగన్ పాదయాత్ర చేసే వాడా? జగన్‌కు భద్రత ఇచ్చి పాదయాత్ర చేసుకో అని చెప్పాం.

ఎన్నికల ముందు చిన్నకారులో వచ్చిన పెద్దా రెడ్డి ఇప్పుడు కాన్వాయ్‌లో తిరుగుతున్నాడు. పందులను కూడా వదల్లేదు. దానిలోకూడా డబ్బు నొక్కేశాడు. టైం అయిపోయింది పెద్దారెడ్డి. కౌంట్ డౌన్ మొదలైంది. 2 నెల్లలో టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం రాగానే అక్రమాలపై విచారణ వేస్తాం..వడ్డీతో సహా వసూలు చేస్తాం. మన పులిబిడ్డ అస్మిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా

నేను ఇచ్చే హామీలు నిలబెట్టుకుంటా. పెండేకల్లు ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేస్తాం. మూతబడ్డ గ్రానైట్ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇచ్చి తెరిపిస్తాం. విద్యుత్ చార్జీలు పెంచారు. పెద్దారెడ్డి ట్యాక్స్ తో పరిశ్రమలు యజమానులు ఇబ్బంది పడుతున్నారు. చేనేత సోదరులు కూడా ఇబ్బంది పడుతన్నారు. మంగళగిరిలో కూడా చేనేతలు ఎక్కువ. అక్కడ టాటా సంస్థ భాగస్వామ్యంతో వీవర్స్ శాల ఏర్పాటు చేసి ఆదాయం పెంచాను. టాటా ప్రాజెక్టును తాడిపత్రికి కూడా తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటాను. టీడీపీ హయాంలో చేనేతలకు యార్న్, కలర్, పట్టు సబ్సిడీ వచ్చేది..కానీ ఇప్పుడు లేవు..టీడీపీ వచ్చాక మళ్లీ అమలు చేస్తాం. చేనేత సోదరులు జీఎస్టీ వల్ల ఇబ్బంది పడుతున్నారు. అది రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. తాడిపత్రిలో 1,800 టిడ్కో ఇళ్లు కట్టించాం. వాటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తాం. మరో 4500 అదనపు ఇళ్లు కట్టించి పేదలకు ఇస్తాం. అస్మిత్ అడిగినట్లు తాగు, సాగు నీరుకు కేటాయింపులు చేస్తాం. జేసీ నాగిరెడ్డి పేరుపై తాగునీటి పథకం ప్రభుత్వ చొరవతో విస్తరణ పనులు కూడా చేపడితే ఇప్పుడు అవి ఆగిపోయాయి. మన ప్రభుత్వం వచ్చాక కుళాయి ద్వారా మంచి నీళ్ల ఇస్తాం. బిందెలు పట్టుకు తిరిగే రోజులు పోతాయని లోకేష్ చెప్పారు.

### చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను శిక్షిస్తాం

గత ఐదేళ్లలో మనపై అనేక కేసులు పెట్టారు.. ఇబ్బంది పెట్టారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు ఎవరైనా జ్యుడీషియల్ విచారణ వేస్తాం...తప్పకుండా శిక్షిస్తాం. మన నియోజకవర్గంలో దాదాపు 1000 దొంగ కేసులు మనవాళ్లపై పెట్టారు. ప్రభాకర్ రెడ్డిపై 102 కేసులు పెట్టారు. ఏ తప్పూ చేయని అస్మిత్ రెడ్డిని 52 రోజులు జైల్లో పెట్టారు. మళ్లీ బయటకు వచ్చాక ప్రభాకర్ రెడ్డిపై కేసు పెట్టి 62 రోజులు జైల్లో పెట్టారు. చట్టాన్ని ఉల్లంఘించి కేసుల పెట్టినవారి పేర్లు ఎర్రబుక్ లో ఉన్నాయి. నేను ఎవర్నీ వదిలిపెట్టను. వడ్డీతో సహా ప్రతిదీచెల్లించే బాధ్యతనాది.ఈ ఎర్రబుక్ కూడా సుప్రీం కోర్టుకు వెళ్లింది. జగన్ లా నేను పరదాలు కట్టుకొని తిరగలేదు, తాడపత్రిలో ఉన్నా... నిప్పులా బతికిన కుటుంబం మాది. కాగా పార్టీ క్యాడర్‌తో లోకేష్ ప్రత్యే కంగా సమావేశమై రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం, బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డంపై దిశానిర్దేశం చేశారు. బాబు ష్యూరిటీ-భవిష్య త్తుకు గ్యారెంటీ అమలులో మెరుగైనపనితీరు కనబర్చిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.



చైతన్యరథం

# ఉమ్మడి అనంతలో దుమ్మురేపిన శంఖారావం

**యువనేత పర్యటనతో పార్టీ కార్యకర్తల్లో జోష్ - మలివిడత 10 నియోజకవర్గాల్లో సాగిన యాత్ర**



అనంతపురం (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి అరాచకాన్ని దీటుగా ఎదుర్కొని రాబోయే ఎన్నికల్లో విజయఢంకా మోగించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన శంఖారావం మలివిడత యాత్ర ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ కేడర్‌లో జోష్ నింపింది. తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయిన హిందూపురం నుంచి ప్రారంభమైన శంఖారావం యాత్ర 4 రోజులపాటు 10 అసెంబ్లీ నియోజక వర్గాలను కవర్ చేస్తూ తాడిపత్రితో సోమవారం ముగిసింది. గత ఏడాది నిర్వహించిన యువగళం పాదయాత్రలో కవర్ కాని నియోజక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ శంఖారావం యాత్ర కొనసాగింది. శంఖారావం యాత్ర కొనసాగుతున్న సమయంలోనే బీజేపీతో కూడా పొత్తు ఖరారు కావడం కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది. శంఖారావం యాత్రలో పార్టీ కేడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేయడం తోపాటు బాబు సూపర్ -6 కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై లోకేష్ దిశానిర్దేశం చేశారు. గతంలో చేపట్టిన బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం అమలులో మెరుగైన పనితీరు కనబర్చిన కార్యకర్తలకు శంఖారావం సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేసి, ఉత్తమ కార్యకర్తలకు ఎన్నికల తర్వాత తగిన గుర్తింపునిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అధికారపార్టీ తప్పుడు కేసులకు భయ పడాల్సిన పనిలేదని, ఎన్నికల కదనరంగంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భం గా కార్యకర్తలు గత అయిదేళ్లుగా తాము పడిన ఇబ్బందులను యువనేతకు చెప్పుకున్నారు. మరో రెండునెలల్లో రాబోయే ప్రజాప్రభుత్వంలో పార్టీ కేడర్ ను వేధించిన ఏ ఒక్కరినీ వదిలేదని చెప్పడంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో ఇబ్బందిపెట్టిన వారి పేర్లను రెడ్ బుక్‌లో రాశారు. కార్యకర్తలు పార్టీ కార్యాల యాల చుట్టూ, తనచుట్టూ కాకుండా ప్రజలవద్దకు వెళ్లాలని, అటువంటి వారిని తానే వెదుక్కుంటూ వస్తానంటూ కేడర్ లో ఆత్మస్థయిర్యం నింపారు.

### రాజకీయ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు

అధికారపార్టీ అరాచకాలు, అవినీతిని ఎండ గడుతూ వాడివేడి వాగ్బాణాలతో యువనేత చేస్తున్న ప్రసంగాలు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తి స్తుంటే... పార్టీ కేడర్ కు సరికొత్త ఊపునిస్తున్నాయి. శంఖారావం యాత్ర సందర్భంగా ఆయా నియోజక వర్గాల్లో పార్టీనేతల మధ్య ఉన్న విభేదాలపై కూడా యువనేత దృష్టిసారించారు. వివిధరకాల సమీకరణల కారణంగా సీటురానంత మాత్రాన నిరుత్సాహ పడాల్సిన పనిలేదని, పార్టీ కోసం కష్టపడితే ఎన్నికల తర్వాత సముచితమైన ప్రాధాన్యతనిస్తామని చెప్పి కార్యోన్ముఖులను చేశారు. శంఖారావం, యువగళం ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గుంతకల్లు మినహా అన్ని నియోజక వర్గాల ప్రజలు, కార్యకర్తలను యువనేత లోకేష్ కలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించాక ఉమ్మడి అనంతపురంలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితో సాగు, తాగునీటి సమస్య పరిష్కారం, పరిశ్రమలు రప్పించి యువతకు ఉపాధి కల్పించడం వంటి హామీలతో యువనేత లోకేష్ ప్రజలకు అండగా నిలుస్తామన్న భరోసా కలిగించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో రెండు విడతల్లో శంఖారావం యాత్ర మొత్తం 14రోజుల పాటు 41 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగింది. శంఖారావం కేవలం పార్టీ కేడర్ కు సంబంధించిన కార్యక్రమమైనప్పటికీ ప్రతిరోజూ ఆయా సభల వద్ద వైసీపీ బాధిత ప్రజలు పెద్దఎత్తున యువనేతను కలుసుకొని సమస్యలు చెప్పుకోవడం యువనేతపై ప్రజల్లో నెలకొన్న నమ్మకానికి అద్దం పడుతోంది.

# అభివృద్ధి యోధుడు చంద్రబాబు

**- అనంతపురం టీడీపీ ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి**




అనంతపురం (చైతన్యరథం): రాష్ట్రాభి వృద్ధి కోసం అహర్నిశలు కష్టపడిన అలు పెరగని యోధుడు చంద్రబాబునాయుడు అని అనంతపురం టీడీపీ ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. అనంతపురం సమీపంలోని రుద్రంపేటలో సోమవారం జరిగిన యువనేత శంఖారా వం సభలో ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ అవినీతి, అక్రమా లను యువగళం పాదయాత్ర ద్వారా ఎండ గట్టి టీడీపీ కార్యకర్తలు, ప్రజల్లో యువనేత లోకేష్ నూతనోత్తేజాన్ని నింపారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి, తెలుగుదేశం పార్టీకి యువనేత లోకేష్ దశ-దిశ నిర్దేశించనున్నారు. ఫ్యాక్షన్ మనస్తత్వంగల జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థ లు సర్వనాశనమయ్యాయి. 2004లో వైఎస్ సీఎం అయ్యాక అనంతపురం జిల్లాలో అడుగడుగునా నరమేధం జరిగింది. గత అయిదేళ్లలో 151 మంది వైసీపీ ఎమ్మెల్యేల్లో ఎంతమందికి జగన్ అపాయింట్‌మెంట్ లభించిందో ఆత్మపరి శీలన చేసుకోవాలి. మంత్రి పెద్దిరెడ్డి అండ దండలతో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అరాచకం సృష్టిస్తున్నారు. టీడీపీ హయాంలో కట్టిన బ్రిడ్జికి జగనన్న వారధి అని నామకరణం చేసు కొని రిబ్బన్ కట్ చేసుకున్నారు.

పంచాయితీరాజ్ మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా 25వేల కి.మీ.లు సిసి రోడ్లు వేసి తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్న అసలుసిసలైన నాయకుడు నారా లోకేష్. అయిదేళ్ల టీడీపీ పాలనలో నేను గానీ, నా కుటుంబ సభ్యులు గానీ అనంత వెంకట్రామిరెడ్డి మాదిరిగా అవినీతికి పాల్పడలేదు. ఆర్థికంగా చితికిపోయినా కార్యకర్తల కష్ట, నష్టాల్లో పాలుపంచు కున్నా. ఎన్నికల తర్వాత పనిచేసిన, దెబ్బ తిన్న కార్యకర్తలను గుర్తించాలి. నా చుట్టూ తిరగొద్దు - ప్రజల్లో తిరగాలన్న నారా లోకేష్ మాటలు కార్యకర్తల్లో మనోస్థయి ర్యాన్ని నింపాయి. సైకో పాలనను సాగనం పేందుకు రాబోయే ఎన్నికల్లో మావంతు సహకారం అందిస్తాం. చంద్రబాబు నాయుడిని తిరిగి ముఖ్యమంత్రిని చేసు కునేందుకు అందరం కలసికట్టుగా ముందుకుసాగాలని ప్రభాకరచౌదరి పిలుపు ఇచ్చారు.

# ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న లోకేష్

**- తాడిపత్రి టీడీపీ ఇన్‌ఛార్జి అస్మిత్ రెడ్డి**

తాడిపత్రి (చైతన్యరథం): ప్రజా సమస్య లపై గళమెత్తడంలో పోరాటయోధుడు యువనేత నారా లోకేష్ అని తాడిపత్రి టీడీపీ ఇన్‌ఛార్జి అస్మిత్‌రెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో సోమవా రం జరిగిన యువనేత లోకేష్ శంఖారావం సభలో అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికష్టా లు ఎదురైనా ఎత్తిన పసుపుజెండా దించ కుండా ఇక్కడ కార్యకర్తలు పోరాడుతున్నా రు. తాడిపత్రి మున్సిపాలిటీని ప్రభాకర్ రెడ్డి నెం.1గా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషిచేశారు. రాబోయే ప్రజా ప్రభుత్వంలో తాడిపత్రి మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. మా ప్రాంత ప్రజలు కష్టజీవులు, కన్నీటితోనైనా సాగుచేసే శక్తి మా రైతులకు ఉంది. చాగ ల్లు, పెండేకల్లు రిజర్వాయర్లు, వడుగూరు, యాడికి బ్రాంచి కాల్వలు



నిర్మించాం,మాకు నీటి కేటాయింపులు లేవు. నీటిని కేటా యించి ఆదుకోవాలి. 2006లో జేసీ దివా కర్‌రెడ్డి హయాంలో జేసీ నాగిరెడ్డి తాగు నీటిపథకాన్ని మంజూరుచేయించారు, రేపు మన ప్రభుత్వం వచ్చాక ఈ నీటిపథకాన్ని విస్తరించి తాడిపత్రి దాహార్తి తీర్చాలి. తాడిపత్రిలో 20వేలమంది చేనేత కార్మికులు ఉన్నారు, ఈ ప్రభుత్వంలో వారికి ఎటువంటి సహకారం అందడం లేదు. మా ప్రాంతంలో నాపరాయి, గ్రానైట్ పరిశ్రమలపై 30వేల కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. రాయల్టీ, టాక్సేషన్ పెంచడం వల్ల 80శాతం వరకు పరిశ్రమలు మూతపడటంతో కార్మికులు రోడ్డున పడ్డారు. మన ప్రభుత్వం వచ్చాక గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలి. మా ప్రాంతంలో 4 సిమెంటు ఫ్యాక్టరీలు, రెండు స్టీల్ ప్లాంట్లు ఉన్నాయి, మన ప్రభుత్వం వచ్చాక ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దాలి. తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకునే బాధ్యత తమదని అస్మిత్‌రెడ్డి అన్నారు.

# ఎన్ని కేసులు పెట్టినా తగ్గని జేసీ

**- అనంతపురం టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు కాలవ**



తాడిపత్రి(చైతన్యరథం): తాడిపత్రిలో జేసీ ప్రభా కర్‌రెడ్డిపై పెట్టినన్ని కేసులు దేశం మొత్తమ్మీద ఎక్కడా పెట్టలేదని అనంతపురం టీడీపీ పార్ల మెంటు అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు అన్నా రు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో సోమవా రం జరిగిన యువనేత లోకేష్ శంఖారావం సభలో కాలవ మాట్లాడుతూ ఎన్నికేసులు పెట్టి నా ఏ మాత్రం తగ్గకుండా ప్రభాకర్‌రెడ్డి ప్రజా క్షేత్రంలో పోరాడుతున్నారన్నారు. ఆయన వార సుడిగా రాజకీయాల్లోకి వచ్చిన జేసీ అస్మిత్‌రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కాలవ పిలుపు ఇచ్చారు.

## లోకేష్ సభలకు స్వచ్ఛందంగా తరలివస్తున్న జనం

**- అనంతపురం జనసేన సమన్వయకర్త టీసీ వరుణ్**



అనంతపురం(చైతన్యరథం):యువనేత నారా లోకేష్ శంఖారావంసభలకు స్వచ్ఛందంగా కార్యకర్తలు, జనం తరలివస్తున్నారని అనంతపురం జనసేన సమన్వయకర్త టీసీ వరుణ్ అన్నారు. అనంతపురం సమీ పంలోని రుద్రంపేటలో సోమవారం జరిగిన యువనేత శంఖారావం సభలో వరుణ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి సిద్ధం సభలకు మందు, బిర్యానీ పొట్లాలు ఇచ్చినా ఎవరూరావడం లేదన్నారు. ముఖ్యమంత్రి సిద్ధం అంటున్నారు. ఆయన దేనికి సిద్ధమో ముందు కు ప్రజలకు సమాధానం చెప్పాలి. కల్తీ మద్యం ఏరులై పారించడానికి, ఇసుకను అడ్డగోలుగా తవ్వి పక్క రాష్ట్రాలకు తరలిం చడానికా? దేనికి మీరు సిద్ధం? ఇటీవల తాడేపల్లి గూడెంలో జరిగిన జెండా సభ ద్వారా చంద్రబాబు, పవన్ రాష్ట్రప్రజలకు భరోసా కల్పించారు. అనంతపురంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి, వర్షాలు పడితే నగర వీధులు చెరువులను తలపిస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురం నగరం, జిల్లా అభివృద్ధికి సహకారం అందిం చాలి. టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వంలో అనంతపురం అభివృద్ధి చెందగలదని బలంగా విశ్వసిస్తున్నామని వరుణ్ అన్నారు.

## సిద్ధం అంటున్న ప్రత్యర్థులకు ఓటమిని ఇద్దాం

**- తాడిపత్రి జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్‌రెడ్డి**



తాడిపత్రి(చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శంఖారావం పూరిస్తున్న యువనేత లోకేష్‌కు అభినందనలు తెలుపు తున్నామని తాడిపత్రి జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అనంత పురంజిల్లా తాడిపత్రిలో సోమవారం జరిగిన యువనేత లోకేష్ శంఖారావం సభలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రిలో గత అయిదేళ్లుగా రాక్షస పాలన కొనసాగు తోందన్నారు. అభివృద్ధి పూర్తిగా శూన్యమైంది. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్‌గా ప్రభాకర్‌రెడ్డి గెలిచినప్పటికీ ఏ పని చేయనీయడం లేదు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అభివృద్ధి చేయమని గెలిపిస్తే ప్రతిపక్షనేతల ఇళ్లపైకి మారణాయుధాలతో వెళ్తున్నారు. తాడిపత్రి అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి అభ్యర్థి అస్మిత్‌రెడ్డిని గెలిపించుకోవాలి. పవన్‌కళ్యాణ్ మాటకు కట్టుబడి ఎన్నికల యుద్ధంలో సిద్ధమంటున్న ప్రత్యర్థులకు ఓటమిని ఇద్దామని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.





రుద్రం పేటలో ప్రతిధ్వనించిన

# శంఖారావం
























## తాడిపత్రితో
# యువనేత మైత్రి









చైతన్యరథం

# జగన్ రివర్స్ పాలనలో పడకేసిన ప్రాజెక్టులు

- అందుకే నేడు రైతులకీ దుస్థితి
- సాగుకు నీరులేక ఇబ్బందులు
- గణనీయంగా తగ్గిన సాగు విస్తీర్ణం
- అసమర్ధ విధానాలతో వేలకోట్లు నష్టపోయిన రైతులు
- ఎంపీ కనకమేడల విమర్శ

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి అసమర్థ పాలనలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పనులన్నీ ఎక్కడివక్కడ నిలిచిపోవటంతోనే నేడు రాష్ట్ర రైతాంగం సాగునీటి కోసం అల్లాడిపోవాల్సిన దుస్థితి దాపురించిందని టీడీపీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. పోలవరం నిర్మాణాన్ని పక్కన పెట్టి, ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణను పూర్తిగా విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరివల్లే రైతులకు సాగునీరు లేకుండా పోయిందని, దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు హయాంలోనే పోలవరం పనులు 73శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనుల్ని పూర్తిచేసి, ప్రాజెక్ట్‌ని అందుబాటులోకి తీసుకొచ్చి, రైతులకు సాగునీరు అందించి ఉంటే నేడు రాష్ట్రంలో ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. రాబోయే దుర్భిక్ష పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన చంద్రబాబు, పోలవరం నిర్మాణం కంటే ముందే పట్టిసీమ లిఫ్ట్‌ను నిర్మించి కృష్ణాడెల్టాకు సాగునీరు అందించి, పంటలు ఎండిపోకుండా చూశారు. అధికారంలోకి రాగానే జగన్మోహన్‌రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరు చెప్పి పోలవరం నిర్మాణ పనుల్ని పూర్తిగా అటకెక్కించారు. ప్రాజెక్ట్‌లో కీలకమైన నిర్మాణాలు సకాలంలో పూర్తిచేయకపోవడంతో వేల కోట్ల రూపాయల నష్టం జరిగింది. కేంద్ర ప్రభుత్వ బృందం ప్రాజెక్ట్ ను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసినా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేటికీ సరైన స్పందన లేదు. తత్ఫలితంగా రాష్ట్ర రైతాంగం అథోగతి పాలయ్యారని కనకమేడల ఆవేదన వ్యక్తం చేశారు.

### వేలకోట్లు నష్టపోయిన రైతులు

చంద్రబాబు పాలనలో ఖరీఫ్, రబీ సీజన్లలో కోటి 42 లక్షల ఎకరాల్లో పంటలు సాగైతే, జగన్‌రెడ్డి హయాంలో 2023-24లో రెండు సీజన్లలో కలిపి కేవలం 30లక్షల ఎకరాలు మాత్రమే సాగైంది. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేయడమే దీనికి కారణం. అలానే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు, ఇతర యాంత్రీకరణ పరికరాలు రైతులకు సబ్సిడీపై అందించడానికి టీడీపీ ప్రభుత్వం గడచిన 5 ఏళ్లలో రూ.65వేల కోట్లు ఖర్చుచేయగా, జగన్ రెడ్డి ప్రభుత్వం రూ30వేలకోట్లు మాత్రమే ఖర్చుచేసింది. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. పాలకుల నిర్లక్ష్యవైఖరితో ప్రకృతి విపత్తుల వల్ల రాష్ట్ర రైతాంగం రూ.80 వేలకోట్లకు పైగా నష్టపోయింది. ధాన్యం సేకరణలో వైసీపీ దళారుల దోపిడీ పెరిగి, ప్రభుత్వం కనీసం గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో వరిరైతులు తమ ఉత్పత్తుల్ని అయినకాడికి తెగనమ్ముకోవాల్సి వచ్చింది. జగన్‌రెడ్డి నిర్లక్ష్యంతో 5 ఏళ్లలో ధాన్యం రైతులు రూ.21వేల కోట్లు నష్టపోయారు. ఆక్వారైతులకు అందించే విద్యుత్‌ని వైసీపీ ప్రభుత్వం యూనిట్ ధరను రూ. 1.50 నుంచి రూ.3.50కి పెంచడం వల్ల వారు రూ.10వేల కోట్లకు పైగా నష్టపోయారు. రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే చర్యలతో జగన్ సర్కార్ వారి మెడలకు ఉరితాళ్లు బిగిస్తోంది.



అప్రకటిత విద్యుత్ కోతలు, ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం, నాసిరకం విత్తనాలు, ఎరువుల సరఫరా. తదితర ప్రభుత్వ చేతగాని చర్యలతో రైతులు మరో రూ.10వేల కోట్లు నష్టపోయారని కనకమేడల తెలిపారు.

### రైతులకు మోసం

రైతుభరోసా పేరుతో రాష్ట్రప్రభుత్వ వాటాగా ఒక్కో రైతుకి ఏటా రూ.12,500లు ఇస్తామనిచెప్పిన జగన్ రెడ్డి, చివరకు రైతుల సంఖ్యలో కోతపెట్టి, ఇస్తామన్న సొమ్ముని కేవలం రూ.7,500ల కే పరిమితం చేసి, రైతుల్ని మోసగించారు. ఒక్కో రైతుకి ఐదేళ్లలో రూ..25,000లు ఎగ్గొట్టారు. కేంద్రప్రభుత్వం పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతులకు అందించే రూ.6,500ల సొమ్ముని తానే ఇస్తున్నట్టు జగన్ ప్రచారం చేసుకుంటున్నాడు. చంద్రబాబు గతంలో ఒక్కో రైతుకి ఒకేసారి రూ.50వేల వరకు రైతు రుణమాఫీ చేయడమే గాకుండా, అన్నదాతా సుఖీభవ ద్వారా ఒక్కోరైతుకి రూ.లక్ష వరకు లబ్ధి కలిగించారు. చంద్రబాబు హయాంలో కనిష్టంగా రూ.లక్ష నుంచి గరిష్టంగా రూ.3లక్షల వరకు రైతులకు సున్నావడ్డీ, పావలావడ్డీ రుణాలు అందించారు. జగన్ హయాంలో పావలా వడ్డీని రద్దుచేశారు. రాష్ట్రంలో సుమారు 30లక్షల మంది కౌలురైతులు ఉంటే, వారిలో కేవలం 80వేల మందికి మాత్రమే జగన్ సర్కార్ రైతుభరోసా కింద అరకొర సాయం అందించింది. కేంద్రప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రప్రభుత్వం అనుసరించిన రైతువ్యతిరేక విధానాలవల్లే రాష్ట్రంలో సుమారు 93.2 శాతం రైతు కుటుంబాలు అప్పులపాలయ్యాయి. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలో 3వ స్థానంలోనూ, కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలోనూ నిలిచింది. తమది రైతు ప్రభుత్వమని, రైతుల్ని ఉద్ధరిస్తున్నామని చెప్పుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి రైతుకుటుంబాల అప్పులు, రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం ముందంజంలో నిలవడంపై ఏం సమాధానం చెబుతారని కనకమేడల ప్రశ్నించారు.

### జగన్‌ను సాగనంపుతారు

జగన్ సర్కార్ ఇప్పటికైనా ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని రాజకీయాలు చేయడం.. ప్రాజెక్టుల ఉత్తుత్తి ప్రారంభోత్సవాలు చేయడం ఆపేసి, రైతుల్ని ఆదుకోవడంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం తక్షణమే నీటిపారుదల ప్రాజెక్టుల్లో పంటలసాగుకు అవసరమైన కనీస నీటిని నిల్వఉంచి తక్షణమే రైతులకు అవసరమైన నీటిని అందించాలి. రైతుల భూముల్ని కబ్జాపాలు కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. రైతాంగం సమస్యల పరిష్కారంపై జగన్ ప్రభుత్వం తక్షణమే దృష్టిపెట్టకపోతే, రైతులతో పాటు ప్రజలంతా ఓటు అనే ఆయుధంతో వైసీపీ ప్రభుత్వాన్ని శాశ్వతంగా ఇంటికి సాగనంపుతారు. అనేక ఏళ్ల పాలనా అనుభవం ఉన్న చంద్రబాబు పాలనతోనే రైతాంగం సమస్యలు పరిష్కారమవుతాయని కనకమేడల స్పష్టం చేశారు.

### కరువుపైనా నిర్లక్ష్యమే..

రాష్ట్రంలో సంభవించిన కరువు పరిస్థితులకు సంబంధించి, ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తులు, సరైన నివేదికలు కేంద్రప్రభుత్వానికి వెళ్లలేదు. కరువు మండలాలకు కేంద్రప్రభుత్వం కేటాయించే నిధుల్ని కూడా ఏపీ ప్రభుత్వం సాధించలేక పోయింది. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 466 మండలాల్లో సెప్టెంబర్ వరకు పూర్తిగా పొడివాతావరణం ఉంటే, 335 మండలాల్లో కరువు సూచనలు కనిపించాయి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చిన జగన్ సర్కార్ నిర్వాకంతో, రైతులు భూముల్ని సర్వేచేసే పేరుతో వారి స్వాధీనంలోని భూములపై రైతులు హక్కులు కోల్పోయేలా వ్యవహరించింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, కేంద్రప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకమని, రాజ్యాంగానికే పూర్తి విరుద్ధమని కొన్నాళ్లుగా న్యాయవాదులు నిరసనలు తెలుపుతున్నా రాష్ట్ర ప్రభుత్వంలో స్పందనలేదని కనకమేడల దుయ్యబట్టారు.

# అది 'సిద్ధం' సభ కాదు.. జగన్ ఓటమికి సంకేతం

- మేదరమెట్లలో గ్రాఫిక్స్ మాయాజాలం
- జగన్ మాటల్లోని బేలతనమే అందుకు నిదర్శనం
- వాలంటర్లను అడ్డు పెట్టుకొని అధికారంలోకి రావాలనుకునే ప్రయత్నాలు ఫలించవు
- జగన్ ఇచ్చిన హామీలన్నీ గాలిలో కొట్టుకుపోయాయి
- ధ్వజమెత్తిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



అమరావతి (చైతన్యరథం): మేదరమెట్లలో జగన్ నిర్వహించింది సిద్ధం సభ కాదని అదొక మయసభ అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేదరమెట్లలో ఆదివారం జరిగిన 'సిద్ధం' సభకు 15 లక్షల మంది వస్తారని వైసీపీ ప్రచారం చేసుకోగా.. ఈ సభ అభాసుపాలైందన్నారు. మేదరమెట్ల సిద్ధం సభలో ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చూపారు. ఈ సభను ఓ మయసభలా మార్చారు. మేమే మళ్లీ అధికారంలోకి వస్తామంటూ బీరాలు పలుకుతున్న జగన్.. ఈ సభలో ఓటమిని అంగీకరించినట్లుగా కనబడుతోంది. తాను ఓడిపోబోతున్నట్లు ముందస్తు సంకేతం ఇచ్చారు. ఉమ్మారెడ్డి తయారు చేసిన మేనిఫెస్టోను జగన్ విసిరికొట్టారు. సభలో విడుదల చేయాల్సిన వైసీపీ మేనిఫెస్టోను ఎందుకు విడుదల చేయలేదు? ప్రధాన హామీలు అమలు చేయకపోగా.. 95 శాతం హామీలు అమలు చేశామనడం శుద్ధ అబద్ధం. మద్యపాన నిషేధం చేసిన తరువాతనే ఓట్లు అడగడానికి వస్తానన్న హామీ ప్రస్తుతం ఏమైంది? ఆర్థిక పరిపుష్టిని ఏ విధంగా మదింపు చేస్తారో చంద్రబాబుకు బాగా తెలుసు. ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడ చంద్రబాబు రద్దు చేయరు. మెరుగైన రీతిలో అమలు చేస్తారు. చంద్రబాబు 2014-19 మధ్య ఏటా రూ.65 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేసింది వాస్తవం కాదా? చంద్రబాబు ఎన్డీయేలో చేరడానికి కారణం సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించడానికే. అన్ని కోణాల నుండి లోతుగా పరిశీలించి చంద్రబాబు హామీలిచ్చారు, అవన్నీ తప్పక అమలు చేస్తారని వర్ల చెప్పారు.

### జనం విపరీతంగా వచ్చారని ప్రచారం

గ్రీన్ మ్యాట్ వేసి పైన డ్రోన్లు తిప్పి విపరీతంగా జనం వచ్చారని ప్రచారం చేసుకున్నారు. డ్రోన్‌లు వస్తున్నాయి స్పీచ్ ఆపేయండని అంబటి రాంబాబు చెప్పడంలో అర్థమేంటి? అవి వైసీపీ ఐప్యాక్ ఉపయోగించిన డ్రోన్లు కాదా? లోకేష్ డ్రోన్లు పంపానరడంలో అర్థంలేదు. జనాన్ని మభ్యపెట్టడంలో ఇది ఒక భాగమే అని వర్ల అన్నారు.

### జగన్ ప్రసంగంలో బేలతనం

ఓడిపోయేవాడు ఎలా మాట్లాడుతాడో ఆ రకమైన బేలతనం జగన్ మాటల్లో కనబడింది. చంద్రబాబు, ఆయన కూటమి గురించి అర్ధగంట మాట్లాడి సభ సమయాన్ని వృథా చేశారు. చంద్రబాబు బీజేపీ, జనసేనతో కలిసి నడిస్తే వైసీపీకి ఉలికిపాటెందుకు? నేను సింహం అని చెప్పుకుంటావు కదా! మరి సింహం ఎందుకు భయపడుతోంది? బేలతనమే జగన్ ఓటమిని అంగీకరిస్తోంది. చంద్రబాబు కూటమిని చూసి జగన్ ఎందుకు భయపడుతున్నారు? బేలతనం, కంగారు జగన్‌లో కొట్టొచ్చినట్లు కనబడింది. చంద్రబాబు అధికారంలోకి రాబోతున్నారన్న భయం జగన్ లో సుస్పష్టంగా కనబడింది. ఇది కాదనే ధైర్యం వైసీపీ నాయకులకు ఉందా? మొదటి మూడు సభల్లో మేం సిద్ధం, మేమే అధికారంలోకి వస్తామన్నారు. నాలగవదైన ఆఖరి సభలో ఓటమిని పరోక్షంగా ఒప్పుకున్నారు. పెద్ద కాలనాగుపాము కూడా చలిచీమల చేత చిక్కి చచ్చే వాస్తవాన్ని ఒకసారి జగన్ గుర్తుకు తెచ్చుకోవాలని వర్ల హితవు పలికారు.

### వాలంటీర్లను అడ్డు పెట్టుకొని..

వాలంటీర్లను అడ్డం పెట్టుకొని మళ్లీ అధికారంలోకి రావాలని చేసే జగన్ ప్రయత్నాలు ఫలించవు. వాలంటీర్లు జగన్ మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. జగన్ వాలంటీర్లను కట్టుబానిసల్లా, కూలీల్లా చూస్తున్నారు. మేము అలా చూడము. గౌరవిస్తాం. టీడీపీ తప్పక అధికారంలోకి వస్తుంది.. శాస్త్రబద్ధంగా, చట్టబద్ధంగా వాలంటీర్ల సేవలు ఇంకా మెరుగైన రీతిలో ప్రజలకు అందేలా చేసామని వర్ల అన్నారు.

### పంచాయతీ వ్యవస్థని నాశనం చేశాడు

ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఛైర్‌పర్సన్‌లు, సర్పంచ్‌ల వ్యవస్థని జగన్ పూర్తిగా నాశనం చేశాడు. పేరుకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క కార్పొరేషన్‌కు ఒక్క పైసా విదల్చలేదని వర్ల విమర్శించారు.

### మహా అంటే 30 రోజులు

మీరు సిద్ధంగా ఉండండి.. మీ కలలను నెరవేరుస్తానని జనంతో జగన్ అంటున్నారు. ఇంకేం నెరవేరుస్తావు? మహా అంటే 30 రోజులు. ఈ 30 రోజుల్లో ఎవరి కలలను సాకారం చేస్తారు? అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలిస్తానన్నావు ఏవీ? ఒక్కరికి ఒక్క ఉద్యోగం ఇచ్చావా? దళితుల, బీసీల, వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు ఒక్కటి కూడా భర్తీ చేయలేదు. ఇలాంటి మాయ మాటలు చెప్పొద్దని జగన్‌కు విన్నపం. జగన్ ఇచ్చిన హామీలన్నీ గాలిలో కొట్టుకుపోయాయి. అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక శాస్త్రంలో దిట్ట అయిన చంద్రబాబు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని రద్దు చేయబోరని వర్ల స్పష్టం చేశారు.

### కేసు నమోదు చేయాలి

డీజీపీ రాజేంద్రనాథరెడ్డి ఏది చెబితే అది జరుగుతుందనుకోవడం భ్రమే. ఎవరైనా సరే చట్టబద్ధంగానే వెళ్లాలి. ఇష్టమొచ్చినట్లు వెళ్లాలంటే కుదరదు. మేదరమెట్ల సభలో తొక్కిసలాట జరిగి మరణాలు సంభవిస్తే కేసు నమోదు చేయలేదు. గతంలో టీడీపీ కందుకూరు సభలో తొక్కిసలాటలో చనిపోయిన సంఘటనలో టీడీపీ నాయకులను అరెస్టు చేశారు. మరి మేదరమెట్ల సిద్ధం సభలో ఇద్దరు చనిపోయారు, ఇంకొకరు చావు బతుకుల్లో ఉన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వైవీ సుబ్బారెడ్డిని అరెస్టు చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

మేదరమెట్ల సిద్ధం సభ ఏర్పాట్లలో అవతార్, టైటానిక్, జురాసిక్ పార్క్ సినిమాల డైరెక్టర్ 'జేమ్స్ కేమ్‌రోన్' సహాయమేమైనా తీసుకున్నారా? గ్రాఫిక్స్‌లో వీడియోలు చూపించి లక్షకు మించి జనం రాకపోయినా పది లక్షలకు పైగా జనం వచ్చారని ప్రచారం చేసుకుంటున్నారని వర్ల రామయ్య ఎద్దేవా చేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### తస్మాత్ జాగ్రత్త!

[illegible]

## మత్స్యకారులను ముంచేసిన జగన్

# వల... విలవిల!

[illegible]



[illegible]



[illegible]

### మాటకు మాట



చంద్రబాబు ఓ మ్యానిపులేటర్. సిద్ధం సభ చూసి తట్టుకోలేకపోతున్నారు: అంబటి రాంబాబు



[illegible]

## బీద రవిచంద్రతో... వేమిరెడ్డి ఆత్మీయ భేటీ



నెల్లూరు (చైతన్యరథం): [illegible]

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

- ఆహ్వానించిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ (చైతన్యరథం): [illegible]

## సహజ వనరులు దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన

- కడపలో ఆర్ మాధవిరెడ్డి ప్రచారం



కడప (చైతన్యరథం): [illegible]

# గ్రాఫిక్స్‌తో మేదరమెట్ల సిద్ధం సభ

**ప్రతిపక్షాలపై మరోసారి అబద్ధాల విషపు జల్లు విసిరిన జగన్ - మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**




శృంగవరపుకోట (చైతన్యరథం): [illegible]

## టీడీపీలో చేరిన కుప్పం యువత

ఆహ్వానించిన కంచర్ల శ్రీకాంత్, మునిరత్నం



కుప్పం (చైతన్యరథం): [illegible]

## వైసీపీ నేతలకు డబ్బాలు కొట్టుకోవడం ఒక్కటే తెలుసు

- ప్రజా సమస్యలపై దృష్టి సారించలేని జగన్ మనకు అవసరమా?
- టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): [illegible]

## పేదల కోసమే సూపర్ సిక్స్ పథకాలు

**ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి : యరపతినేని శ్రీనివాసరావు**



గురజాల (చైతన్యరథం): [illegible]


కలలకు రెక్కలు
మీరు కోర్సు పూర్తి చేసేందుకు అయ్యే ఖర్చుకు
వడ్డీతో సహా టీడీపీ-జనసేన-బీజేపీ
ప్రభుత్వం హామీదారుగా ఉంటుంది
REGISTER NOW